# “సేవ” - మీకు నమ్మకంగా సలహా, చేయూత నందించే సంస్థ

మారుతున్న సమాజం, కుటుంబ వ్యవస్థ, అంతకంటే వేగంగా మారుతున్న ఆర్థిక పరిస్థితులు, పెరుగుతున్న అవసరాలు మరియు పోటీ జీవితం – ఇవన్నీ మనిషి మీద చాలా ప్రభావం చూపుతున్నాయి.

ఇన్ని వత్తిడులతో నిండిన జీవితం చాలా మానసిక సమస్యలకు కారణమౌతోంది. ఒంటరితనము, అభిప్రాయ భేదాలు, ఆందోళన, డిప్రెషన్, ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన, త్రాగుడు, మత్తుమందు వంటి వ్యసనాలకు లోనవడం, చివరికి పూర్తిగా మానసికంగా క్రుంగి పోవడానికి దారి తీస్తుంది.

సాధారణంగా ఇటువంటి సమస్యలకు సహాయం అవసరమనీ, సహాయం దొరుకుతుందని కూడా చాలా మందికి తెలియదు. ఈ అవసరాలకు ఉచితంగా సహాయం అందిస్తుంది మా సంస్థ “సేవ”. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారెవరికైనా నిర్భయంగా మా సంస్థను సంప్రదించవచ్చు. శిక్షణ పొందిన మా సభ్యులు మీరు చెప్పేది విని, మీ అంతట మీరు సమస్యలను పరిష్కరించుకొనే విధంగా, ఒక కొత్త ఆశతో ముందుకు వెళ్ళడానికి చేయూతనిస్తారు.

ప్రజలలో మానసిక ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను గురించి సరైన అవగాహన లేకపోవడమే ఒక పెద్ద సమస్య. మానసిక రుగ్మత కూడా ఒక వ్యాధి అని గుర్తించక, సలహా కోసం కానీ చికిత్సకోసం వెళ్ళడం కానీ ఒక తప్పుగా భావిస్తారు. ఇతరులకు తెలిసిపోతుందేమోనని సంకోచిస్తారు. అదే ఇతర రోగాలకు, జలుబు, దగ్గు, జ్వరాలకు కూడా వెంటనే డాక్టర్ల దగ్గరకు పరిగెడతారు. మనిషి ఆరోగ్యానికి, అతను గురయ్యే వత్తిడికి చాలా దగ్గర సంబంధం ఉంది. మానసిక ఆందోళనకు సరైన చికిత్స జరగక పోయినట్లైతే వత్తిడి పెరిగి డిప్రెషన్‌కు లోనై ఇతర అనారోగ్యాలకు దారి తీయవచ్చు. కొన్ని పరిస్థితుల్లో మనిషి ఉత్సాహాన్ని పూర్తిగా కోల్పోయి ఆత్మహత్యా ప్రయత్నం చేయవచ్చు. మన సమాజంలో ఆత్మహత్యా ప్రయత్నం ఒక సహాయం కోసం అర్థించే ఆర్తనాదంగా ఇంకా అందరూ అర్థం చేసుకోవట్లేదు.

వివాహానికి సంబంధించిన సమస్యలుగాని, నిరుద్యోగము, ఆత్మస్థైర్యము కోల్పోవుట, సన్నిహితులైన వారిని పోగొట్టుకున్నందువల్ల ఏర్పడిన మానసికస్థితి, జీవితంలో అనూహ్యమైన మార్పులు జరిగి తట్టుకోలేక పోవడం, వ్యసనాలకు లోనై వచ్చే సమస్యలు, అన్నిటికీ “సేవ” గత చాలా సంవత్సరాలుగా సహాయాన్నందిస్తోంది. ఎన్నో వందల మంది ఈ సహాయం వలన లాభం పొందారు.

ఈ రంగంలో సేవలనందించటంలో జంట నగరాల్లోనే మొదటిది మా సంస్థ “సేవ”. కుల, మత, లింగ వివక్ష లేకుండా అందరికీ సమానంగా మాసేవలనందిస్తాం. వచ్చిన వారు ఏ సంకోచం లేకుండా, నమ్మకంతో మా వాలంటీర్లతో మాట్లాడవచ్చు. మీరు ఇచ్చిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుంది. మా సభ్యులంతా శిక్షణపొందిన వారు, అనుభవం కలవారు. సున్నితమైన మనసుతో, నిష్పక్షపాతంగా, ఓరిమితో తమ పనిని నిర్వహిస్తారు.

మా ప్రధాన కేంద్రం కౌత స్వరాజ్య విహార్, 10, పద్మారావునగర్, సికిందరాబాద్. టెలిఫోన్ నం. (040) 2750 4682. సంప్రదించు సమయం ఆదివారం 11 am నుండి 1 pm వరకు, మిగతా అన్ని రోజులలో 4 pm నుండి 7 pm వరకు.

మా అనుబంధ సంస్థ చిరునామా సాయిబాబా గుడి, ద్వారకాపురి కాలనీ, పంజగుట్ట (6 pm నుండి 8 pm వరకు) టెలిఫోన్ నంబరు. 94417 78290. గాంధీ హాస్పిటల్, సింకిందరాబాద్‌లో సైకియాట్రీ వార్డులో వారి సైకియాటీ ప్రొఫెసర్ పర్యవేక్షణలో మా సలహా కేంద్రం పనిచేస్తోంది. మా వాలంటీర్లు నిమ్స్ ఆసుపత్రి ఆంకాలజీ విభాగంలో కూడా రోగులకు, వారి కుటుంబ సభ్యులకు సేవలందిస్తున్నారు.

ఇతర వివరాలకు మా వెబ్‌సైట్ “సేవకౌన్సెలింగ్‌సెంటర్.ఆర్గ్” (www.sevacounselingcentre.org)ను సంప్రదించవచ్చు.